# తెలుగువారి ఆత్మగౌరవానికి ప్రతీక ఎన్టీఆర్

పులివెందుల, మే 28, ప్రభాతవార్త : తెలుగు ప్రజల ఆత్మగౌరవానికి ప్రతీక స్వర్గీయ నందమూరి తారకరామారావు అని పులివెందుల టీడీపీ ఇన్‌ఛార్జి మారెడ్డి రవీంద్రనాథరెడ్డి అన్నారు. పులివెందులలోని టీడీపీ కార్యాలయంలో మంగళవారం ఎన్టీఆర్ 101వ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ చిత్రపటానికి ఆయన పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ ప్రజల ఆరాధ్య నాయకుడు ఎన్టీఆర్ అన్నారు. సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ల అన్న నినాదంతో తెదేపాను స్థాపించి ప్రజలందరికీ కూడు, గూడు, గుడ్డ అందించిన మహనీయుడు అని కొనియాడారు. ఎన్టీఆర్ ఆశయ సాధనకు తెదేపా అధినేత నారా చంద్రబాబునాయుడు ఎంతో కృషి చేస్తున్నారన్నారు. రానున్న టీడీపీ ప్రభుత్వమే అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ శ్రేణులు పాల్గొన్నారు.





వేంపల్లెలో : సమాజమే దేవాలయం.. సామాన్య మానవులే నా దేవుళ్లు అని చెప్పిన మహనీయుడు ఎన్టీఆర్ అని రాజ్యసభ మాజీ సభ్యులు డాక్టర్ ఎన్.తులసిరెడ్డి కొనియాడారు. మంగళవారం వేంపల్లెలో ఎన్టీఆర్ 101వ జయంతిని తులసిరెడ్డి దంపతులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వర్గీయ ఎన్టీఆర్ కారణజన్ముడని, యుగ పురుషుడని, విశిష్టమైన, విలక్షణమైన వ్యక్తిత్వం గల నాయకుడన్నారు. ఎన్టీఆర్ మాట మీద నిలబడేవాడని, తెలుగుదనానికి నిలువెత్తు నిదర్శనం అన్నారు. తెలుగు చలనచిత్ర వినీలాకాశంలో ఎన్టీఆర్ ధ్రువతార అన్నారు. రాయలసీమ సమగ్రాభివృద్ధికి ఎన్టీఆర్ ఎంతో కృషి చేశారన్నారు. తెలుగుగంగ, గాలేరు-నగరి, హంద్రీ-నీవా, సాగునీటి ప్రాజెక్టులు, రాయలసీమ థర్మల్ పవర్‌ప్లాంటు ఎన్టీఆర్ మానసపుత్రికలు అన్నారు. ఎన్టీఆర్ ఆశయసాధన కోసం ప్రతి తెలుగువాడు అంకితం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో అలివేలమ్మ, వేమారాజా, వేమయ్య, బాలం సుబ్బరాయుడు, రాజు, తదితరులు పాల్గొన్నారు.

- పండ్లు పంపిణీ :

దివంగత నందమూరి తారకరామారావు జయంతిని సందర్భంగా తాళ్లపల్లెలో బడుగు, బలహీన వర్గాలకు పండ్లు పంపిణీ చేశారు. చేసు వీరయ్య, జయమ్మ కుటుంబ సభ్యులు పేదలకు పండ్లు పంపిణీ చేయడంతో పాటు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో బుసిరెడ్డి సాంబశివారెడ్డి, గురివిరెడ్డి శివారెడ్డి, షేక్ బాబ్‌జాన్, షేక్ మహబూబ్‌బాషా, యల్లమ్మ, లక్ష్మిదేవి, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎన్టీఆర్ 101వ జయంతి వేడుకలు,

మైదుకూరు మే28, ప్రభాతవార్త :

మైదుకూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు స్వర్గీయ నందమూరి తారక రామారావు 101వ జయంతి వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నందమూరి అభిమానులు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. ముందుగా నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజమే దేవాలయం, సామాన్య మానవుడే నాదేవుడుఅని, ఈ దేశానికి చాటి చెప్పిన గొప్ప మహనుభావుడు, రాజకీయ సంఘసంస్కర్త ఎన్టీరామారావు అన్నారు. రాయలసీమ సమగ్రాభివృద్ధికి ఎంతో చేశారని, తెలుగుగంగ, గాలేరు - నగరి, హ'ంద్రి - నివా, సాగునీటి ప్రాజెక్టులు, రాయలసీమ థర్మల్ పవర్ ప్లాంటు, ఎన్టీఆర్ మానస పుత్రికలుగా అభివర్ణించారు. అనంతరం పార్టీ నాయకుల సమక్షంలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు దాసరిబాబు, ధనపాల జగన్, మాజీ మార్కెట్ యార్డు చైర్మెన్ బియన్.శ్రీనివాసులు, ధపాల రవి, పాలమాబు తదితర ఎన్టీఆర్ అభిమానులు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## కౌంటింగ్ అభ్యర్ధులు,ఏజంట్లుకు అవగాహన కార్యక్రమం,




మైదుకూరు మే 28, ప్రభాతవార్త :

జూన్ 4వతేది జరగబోవు ఎన్నికల కౌంటింగ్ గురించి ఎన్నికల్లో పోటీచేయుచున్న అభ్యర్ధులు మరియు కౌంటింగ్ ఏజంట్లకు మైదుకూరు రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో మంగళవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పోస్టల్ బ్యాలెట్‌ల కౌంటింగ్ మరియు ఈవీఎం కౌంటింగ్ నందు తీసుకొనవలసిన జాగ్రత్తలు మరియు సూచనలు తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఏ.చంద్రమోహన్, సహయ ఎన్నికల రిటర్నింగ్ అధికారి వై.శ్రీనరేంద్ర రెడ్డి మరియు కౌంటింగ్ ఏజంట్లు, అభ్యర్ధులు స్థానిక డిఎస్పి.వెంకటేశులు, రూరల్ సిఐ.ఎపి మస్తాన్ తదితులు పాల్గొన్నారు. అంనంతరం నియోజకవర్గ స్థాయిలోని మండల ప్రత్యేక అధికారులైనటువంటి మండల రెవిన్యూ అధికారి వై.నరేంద్రరెడ్డి మరియు నాలుగు మండలాల ఎంపిడివోల అందరితో మండల స్థాయిలో జరుగు అభివృద్ధి కార్యక్రమాలు, స్పందన మరియు హౌసింగ్‌పై సమావేశం నిర్వహించారు. మైదుకూరు తహశీల్దారు కార్యక్రమంలో జరిగిన ఈ సమావేశంలో కూడా విసి నందన్, మండల ప్రత్యేక అధికారులు మరియు ఎంపిడివోలు పాల్గొన్నారు.

## ఒంటిమిట్టలో ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు



ఒంటిమిట్ట మే 28ప్రబాతవార్త:

ఒంటిమిట్టలోని తెలుగుదేశం ఫార్టీ కార్యలయంలోమంగళవారం తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకారామారావు 101 జయంతి వేడుకలు ఒంటిమిట్టలో పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. బారీ కేకును కట్ చేశారు. ఈ సందర్బంగా ఎన్టీఆర్ చిత్ర పటానికి పూల మల వేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ఆద్యక్షుడు గజ్జల నరసింహారెడ్డి, మండల ప్రదనా కార్యదర్శి బొబ్బిలిరాయుడు క్లష్టర్‌ఇన్‌చార్జి ఎస్వీ రమణ, నాయకులు వీరాంజనేయరెడ్డి, నామాల వెంకటయ్య, రామసుబ్బారెడ్డి, సాదు శ్రీనివాసులు, కృష్ణమూర్తి, ఆలూరు వెంకటసుబ్బయ్య, ప్రసాద్, నామాల వెంకటసుబ్బయ్య, ముద్దుకృష్ణారెడ్డి, ప్రతాప్‌రెడ్డి, వినోద్‌రెడ్డి, రాజారెడ్డి, లక్ష్మిరెడ్డి, ఈశ్వరయ్య, డాక్టర్ జిలానీబాషా, షఫీవుల్లా, ఆమానుల్లా, పత్తి సుబ్బరాయుడు, మౌలాలి, తదితరులుపాల్గొన్నారు.

## వైఎస్ భాస్కర్‌రెడ్డిని కలిసిన వైస్ఎంపీపీ

పులివెందుల రూరల్, మే 28, ప్రభాతవార్త : హైదరాబాదులో ఉన్న పులివెందుల నియోజకవర్గ వైఎస్ఆర్‌సీపీ ఇన్‌ఛార్జి వైఎస్ భాస్కర్‌రెడ్డిని తొండూరు మండల పరిషత్ ఉపాధ్యక్షుడు, వైఎస్ఆర్‌సీపీ మండల అధ్యక్షుడు దేవిరెడ్డి శ్రీకాంత్‌రెడ్డి మంగళవారం కలిశారు. పలు రాజకీయ అంశాలతో ఆయన చర్చించారు. ఈ కార్యక్రమంలో సింహాద్రిపురం మండల నాయకులు పాల్గొన్నారు.

## శ్రమించండి.. ఉపాధి పొందండి..
## ఉపాధిహామీ పనులను తనిఖీచేసిన ఏపీడీ

పీలేరు, మే 28 ప్రభాతవార్తః శ్రమించండి... ఉపాధి పొందండి అని కలికిరి ఏపీడీ నందకుమార్‌రెడ్డి పీలేరు ఏపీఓ మహేష్‌లు అన్నారు. మంగళవారం ఉదయం తలపుల , మేళ్లచెరువు పంచాయతీలలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈసందర్భంగా వారు ఉపాధిహామీ కూలీలతో మాట్లాడుతూ ఉపాధిహామీలో చిన్న నీటి కుంటలు, పెద్ద నీటి కుంటలు , ఫారంపాండ్లు, మామిడి మొక్కలు పెంపకం ట్రెంచ్‌లు, ఏటవాలు ప్రాంతాల్లో కందకాలు తవ్వకాలు, పశుగ్రాసం పెంపకం వంటి పనులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. అవకాశం ఉన్న రైతులు కూలీలు ఉపాధిహామీ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఉపాధి కోసం పొట్ట చేతపట్టుకుని నగరాలకు వలసలు వెళ్లే పరిస్థితి రానీయకుండా ప్రభుత్వం విరివిగా ప్రతి ఒక్క ఉపాధి హామీ కూలీకి పని కల్పిస్తుందని తెలిపారు. ఉపాదిహామీ కూలీలకు నేరుగా వారి వారి ఖాతాలలోనే కూలీ నగదు ప్రభుత్వం నుంచి బదిలీ చేయడం జరుగుతుందన్నారు. ఎలాంటి మధ్యవర్తిత్వం లేకుండా కూలీల కష్టం కూలీలకే అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఉపాధిహామీ సిబ్బందికి సైతం కూలీలకు నిబంధనల మేరకు తగిన వసతులు కల్పించాలని అదేవిధంగా పనులపై అవగాహన కల్పించాలని ఆదేశించారు. ఎలాంటి అవకతవకలు జరిగినా తాము గుర్తించినా తగిన చర్యలు తప్పవని తెలిపారు.




## 30న సాధారణ సర్వసభ్య సమావేశం

కేవి.పల్లె, మే 28 ప్రభాతవార్తః

కేవి.పల్లె మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం 30వ తేదీన గురువారం ఉదయం మండల పరిషత్ కార్యాలయంలో సర్వసభ్య సమావేశం మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు ఈశ్వరమ్మ అధ్యక్షతన నిర్వహించబడునని ఎంపీడీఓ యాదవేంద్ర తెలిపారు. ఈసమావేశానికి మండల ఉపాధ్యక్షులు ఎంపీటీసీ సభ్యులు కోఆప్షన్ సభ్యులు, జడ్పీటీసీ సభ్యులు గ్రామ పంచాయతీ సర్పంచిలు ప్రత్యేక ఆహ్వానితులు మండల స్థాయి అధికారులు పంచాయతీ కార్యదర్శులు అందరూ వారివారి శాఖ పరమైన ప్రగతి నివేదికలతో సమావేశానికి హాజరు కావలెనని కోరారు.

## వేరుశెనగ విత్తన కాయలు పంపిణీ

తొండూరు, మే 28, ప్రభాతవార్త : ఖరీఫ్ 2024 సీజన్‌కు సంబంధించి తొండూరు మండలంలో వేరుశెనగ విత్తనకాయలు పంపిణీ చేయనున్నట్లు మండల వ్యవసాయాదికారి ఎస్.మధుసూధన్‌రెడ్డి తెలిపారు. మండలానికి 608 హెక్టార్ల సాధారణ విస్తీర్ణానికి గాను 550 క్వింటాళ్ల విత్తనాలను ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. వేరుశెనగ విత్తన కాయలు కావల్సిన రైతులు రైతు భరోసా కేంద్రంలో ఆధార్‌కార్డు, ఫోన్ నంబరుతో వెళ్లి సంప్రదించాలని చెప్పారు. కే6 రకం వేరుశెనగ కాయలు కిలో రూ.95కాగా ప్రభుత్వం రూ.38 సబ్సిడీ ఇస్తోందని, రైతులు కిలోకు రూ.57చొప్పున చెల్లించి విత్తనకాయలు పొందాలని ఆయన చెప్పారు. గురువారం వరకు మాత్రమే విత్తన నమోదు ఉంటుందన్నారు.

- వీరపునాయునిపల్లెలో : వీరపునాయునిపల్లె మండలంలోని ఎస్.పాలగిరి రైతు భరోసా కేంద్రంలో జరుగుతున్న వేరుశెనగ విత్తన పంపిణీని కమలాపురం వ్యవసాయ సమాయ సంచాలకులు నరసింహారెడ్డి పరిశీలించారు. మండలంలో ఇప్పటి వరకు 394మంది రైతులకు గాను 350క్వింటాళ్ల వేరుశెనగ విత్తన కాయలకు రైతులు పేర్లు నమోదు చేసుకున్నారన్నారు. వేరుశెనగ సాగు చేయాలనుకునే రైతులు దగ్గరలోని రైతు భరోసా కేంద్రంలో పేర్లు నమోదు చేసుకోవాలని ఆయన సూచించారు. అలాగే ఖరీఫ్లఓ పంటలు సాగుచేసే రైతులు వారి గ్రామంలోనే ఎరువులు పొందవచ్చని తెలిపారు.

## భారీ మెజార్టీతో మళ్లీ
## అధికారం చేపట్టనున్న వైఎస్ఆర్‌సీపీ



తొండూరు, మే 28, ప్రభాతవార్త : రాష్ట్రంలో భారీ మెజార్టీతో వైఎస్ఆర్‌సీపీ ప్రభుత్వం మళ్లీ అధికారం చేపట్టబోతోందని తొండూరు మండల వైఎస్ఆర్‌సీపీ పరిశీలకుడు బండి రామమునిరెడ్డి దీమా వ్యక్తం చేశారు. మంగళవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ గడిచిన ఐదేళ్ల కాలంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో ప్రతి కుటుంబానికి లబ్ధి చేకూరిందన్నారు. లబ్ధిపొందిన వారంతా వైఎస్ఆర్‌సీపీ అధికారంలోకి రావాలని ఓట్లు వేశారన్నారు. రాష్ట్రవ్యాప్తంగా మహిళా ఓట్లు అధికంగా పోలయ్యాయని, వారి ఓట్లన్నీ వైఎస్ఆర్‌సీపీ అభ్యర్థులకే పడ్డాయని తెలిపారు. పులివెందుల నియోజకవర్గం నుండి లక్షకు పైగా ఓట్ల మెజార్టీతో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గెలుస్తారని తెలిపారు. అలాగే కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి మూడు లక్షలకు పైగా మెజార్టీతో గెలుస్తారని తెలిపారు. రాష్ట్రంలో 159సీట్లతో వైఎస్ఆర్‌సీపీ అధికారంలోకి వస్తుందని ఆయన దీమా వ్యక్తం చేశారు.

## స్త్రీలు రుతుక్రమ సమయంలో జాగ్రత్తలు తీసుకోవాలి




వేంపల్లె, మే 28, ప్రభాతవార్త : స్త్రీలు రుతుక్రమ సమయంలో జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యురాలు లక్ష్మిప్రియ అన్నారు. తాళ్లపల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని వేంపల్లెలోని ఏడో సచివాలయంలో మంగళవారం రుతుక్రమము, ఆరోగ్యం, పరిశుభ్రత దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యురాలు లక్ష్మిప్రియ మాట్లాడుతూ స్త్రీలు రుతుక్రమ సమయంలో న్యాప్కిన్స్ వాడాల్సిందిగా వివరించారు. అఆలగే మంచి పోషకాహారము, పరిశుభ్రమైన తాగునీరు తీసుకోవాలని వివరించారు. రక్తస్రావం ఎక్కువైతే గర్భకోశ సంబంధమైన వైద్యులను సంప్రదించాలని తెలిపారు. తాళ్లపల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సూపర్‌వైజరు అరుణాదేవి, సి.వెంకట లక్షుమ్మ, ఎస్పీ ఫకృద్ధీన్, సీహెచ్‌వో వెంకటరత్నం, ఎంఎల్‌హెచ్‌పి పద్మజ, ఏఎన్ఎం భారతి, లక్ష్మిదేవి, ఆశా కార్యకర్తలు, సీడీపీవో సునీత, సూపర్‌వైజరు స్వర్ణలత, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీనందమూరి
## తారకరామారావు 101వ జయంతి వేడుకలు

పీలేరు, మే 28 ప్రభాతవార్తః

విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు ప్రజా నాయకుడు కీర్తిశేషులు అమరజీవి నందమూరి తారకరామారావు 101వ జయంతి సందర్భంగా పీలేరు తెదేపా కార్యాలయం నందు మండల పార్టీ అధ్యక్షులు వారణాసి శ్రీకాంత్‌రెడ్డి , రాజంపేట అధికార ప్రతినిధి కోటపల్లె బాబురెడ్డి, తెదేపా కుటుంబ సభ్యులు రామారావు జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగు కళామతల్లి ముద్దుబిడ్డ తెదేపా వ్యవస్థాపకులు తెలుగు ప్రజల ఆరాధ్య నాయకులు రామారావు అనేక సంస్కరణలతో ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచారని ఇటువంటి మహానుభావుడు తెలుగువారి నాయకుడు కావడం న అదష్టమని ప్రజల కోసమే జీవించడం గొప్ప వ్యక్తి అని కొనియాడారు. ఈసందర్భంగా తెదేపా కుటుంబ సభ్యులు రామారావు అమరుడని నినాదాలు చేస్తూ ఓ పండుగ వాతావరణంలో జయంతి వేడుకలు జరుపుకున్నారు. ఈకార్యక్రమంలో తెదేపా నాయకులు పోలిశెట్టి సురేంద్ర, మాజీ జడ్పీటీసీ రెడ్డిబాషా, పురం రామమూర్తి, కోటపల్లె శ్రీనాథరెడ్డి, స్పోర్ట్సు మల్లి, షౌకత్‌అలీ, అత్తార్‌చాను, హరి, రమణనాయక్, తెదేపా కార్యకర్తలు పాల్గొన్నారు.



## నాణ్యత లేని వేరుశనగ కాయలు పంపితే వెనక్కు పంపిస్తాం..
### - జిల్లా వ్యవసాయాధికారి చంద్ర నాయక్



రాయచోటి, మే 28, ప్రభాతవార్త: అన్నమయ్య జిల్లాలో మే 29వ తేదీ నుంచి వేరుశనగ విత్తన కాయలు పంపిణీ చేయడం జరుగుతుందని జిల్లా వ్యవసాయాధికారి బి.చంద్ర నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు భరోసా కేంద్రాలలో ఇప్పటి వరకు పేర్లు నమోదు చేసుకున్న రైతులందరూ వేరుశనగ విత్తన కాయలు తీసుకోవచ్చన్నారు. ఇందుకోసం అన్ని ఆర్‌బీకేలలో వేరుశనగ కాయలను సరఫరా చేయడం జరిగిందన్నారు. కె.6 రకం 35323 క్వింటాళ్లు, నారాయణి 18046 క్వింటాళ్లు, టీసీజీఎస్ 900 క్వింటాళ్లు, కదిరి లేపాక్షి 1114 జిల్లాకు వచ్చాయన్నారు. ఈ సందర్భంగా సంబేపల్లి మండలం, నారాయణరెడ్డిపల్లి రైతు భరోసా కేంద్రానికి వచ్చిన వేరుశనగ కాయలు జిల్లా వ్యవసాయాధికారి చంద్ర నాయక్ తనిఖీ చేశారు. మండల వ్యవసాయాధికారులు మరియు సహాయ వ్యవసాయ సంచాలకులు వేరుశనగ విత్తన కాయలు నాణ్యత విషయంలో రాజీ పడకూడదని, నాణ్యత సరిగా లేని కాయల లోడును వెంటనే వెనక్కి పంపించాలని తెలిపారు. విత్తన కాయల నాణ్యతపై రైతుల నుంచి ఎలాంటి ఫిర్యాదులు రాకూడదన్నారు. విత్తన కాయల నాణ్యతలో అధికారులు ఎవరైనా అలసత్వం వహిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

## భూదందా నాయకులపై బైండోవర్ కేసులు



మదనపల్లెక్రైం, మే 28 ప్రభాతవార్త :

భూదందా నాయకులపై మదనపల్లె పోలీసులు బైండోవర్ కేసులు నమోదు చేశారు. భూదందా చేస్తున్న కొందరూ ముఖ్యనాయకులను మంగళవారం అదుపులోకి తీసుకుని కౌన్సిలింగ్ ఇచ్చి అనంతరం తహశీల్దార్ ఎదుట బైండోవర్ చేశారు. ఈ సందర్భంగా సిఐలు యువరాజ్, వల్లిబసు, శేఖర్‌లు మాట్లాడుతూ మదనపల్లె కేంద్రంగా కొంతమంది సంఘాలనాయకులు ప్రజలను బెదిరించి సెటిల్మెంట్లు చేస్తున్నట్లు తమ దృష్టికి రావటం జరిగిందన్నారు. అలాంటివారిని 22 మందిని గుర్తించటం జరిగిందన్నారు. మిగిలిన వారిని గుర్తించి త్వరలోనే బైండోవర్ చేస్తామన్నారు. 22 మందిని తహశీల్దార్ ఎదుట లక్షరూపాయల బాండుతో బైండోవర్ చేయటం జరిగిందన్నారు. మరోసారి ఎక్కడైన సెట్టిల్మెంట్ చేయటం అలర్లకు పాల్పడటం చేస్తే పిడియాక్ట్ ప్రయోగిస్తామన్నారు.

## గ్రామాలలో శాంతి భద్రతలపై
## ప్రత్యేక చర్యలు చేపట్టండి ఎస్వీ కృష్ణారావు

లక్కిరెడ్డిపల్లె, మే 28, ప్రభాతవార్త:

ఎన్నికల కౌంటింగ్ ముగిసేంతవరకు గ్రామాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా శాంతి భద్రతలపై ప్రత్యేక చర్యలు చేపట్టాలని అన్నమయ్య జిల్లా ఎస్పీ కృష్ణారావు పేర్కొన్నారు. మంగళవారం సాయంత్రం లక్కిరెడ్డిపల్లె పోలీస్ స్టేషన్ ను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీసు సిబ్బందితో మాట్లాడుతూ ఎన్నికల కౌంటింగ్ పూర్తి అయ్యేంతవరకు ప్రతిరోజు గ్రామాలలో పర్యటించి అల్లర్లు జరగకుండా చూడాలన్నారు. అలాగే గ్రామాలలో చాలామంది వ్యక్తులు మద్యం సేవించి పార్టీలకు అతీతంగా గొడవలు పడుతూ ఉంటారని అలాంటి వారిని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేయాలన్నారు. ఎన్నికలు కౌంటింగ్ మూసేంతవరకు ప్రతిరోజు గ్రామాలలో కవాతు నిర్వహించి ప్రజలకు అవగాహన సదస్సులు ఏర్పాటు చేసి శాంతి భద్రతలపై అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో సీఐ జీవన్ గంగనాద్ బాబు ఎస్సై విష్ణువర్ధన్ సిబ్బంది పాల్గొన్నారు.

## నాలుగు ఇసుక ట్రాక్టర్లు స్వాధీనం కేసు నమోదు

లక్కిరెడ్డిపల్లె, మే 28, ప్రభాతవార్త:

లక్కిరెడ్డిపల్లె ఎక్సైజ్ పరిధిలోని రామాపురం మండలం పాలన గారి పల్లె వంక నుంచి నాలుగు ఇసుక ట్రాక్టర్లు అక్రమంగా ఇసుక తరలిస్తుండగా లక్కిరెడ్డిపల్లె ఎక్సైజ్ చంద్రశేఖర్ తమ సిబ్బంది దాడులు నిర్వహించి మంగళవారం అక్రమంగా ఇసుకను తరలిస్తున్న నాటు ట్రాక్టర్లను స్వాధీనం చేసుకొని పదివేల రైపాయలు జరిమాన విధించినట్లు ఎక్సైజ్ సీఐ చంద్రశేఖర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాలన గారిపల్లె నుంచి నాలుగు ట్రాక్టర్లతో పాటు 16 టన్నుల నిష్కలు కూడా స్వాధీనం చేసుకున్నట్లు ఆయన తెలిపారు సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు జిల్లా అన్నాతాధికారులు చొరవతో అక్రమ ఇసుక తవ్వకాలను అక్రమ రవాణాలపై మూకుముడిగా ప్రతిరోజు దాడులు నిర్వహిస్తున్నామని మొక్కలు చెరువులు నదులు నుంచి అక్రమంగా తీసుకొని తరలిస్తే ట్రాక్టర్లకు 10,000 రూపాయలు టిప్పర్ 25 వేల రూపాయలు జరిమానా ఉంటుందన్నారు. రెండోసారి పట్టుబడితే ట్రాక్టర్ 25,000 టిప్పర్కు 50,000 రూపాయలు జసరిమానా విధిస్తామన్నారు మూడోసారి పట్టుబడితే వాహనాలు సీజ్ చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ జేబీ ఉల్లా హెచ్చీలు నాగరాజు జ్యోతి ఈసీలు జగదీశ్వర ఆంజనేయులు సిబ్బంది పాల్గొన్నారు.

## రుతుక్రమం-పరిశుభ్రత దినోత్సవం డాక్టర్ రమేష్‌రెడ్డి




పీలేరు, మే 28 ప్రభాతవార్తః

నెలసరి శుభ్రతపై అవగాహన కలిగి అనుసరిస్తే అదే మేలైన ఆరోగ్యానికి మొదటి అడుగులాంటిదని తలపులపీహెచ్‌సీ వైద్యులు రమేష్‌రెడ్డి అన్నారు. మంగళవారం తలపులలో నిర్వహించిన రుతుక్రమం ఆరోగ్యం పరిశుభ్రత దినోత్సవం అవగాహన , ర్యాలీకార్యక్రమం వారి సిబ్బందితో కలిసి నిర్వహించారు. పీరియడ్స్ అనేవి స్త్రీ జీవితంలో ఒక సహజమైన ప్రక్రియ అని ప్రత్యేకంగా చూడకుండా మరింత అవగాహన పెరగాలని వ్యక్తిగత పరిశుభ్రత, శానిటరీ నాప్కిన్స్ చాలినంత పౌష్టికాహారం చేతులు శుభ్రత విధిగా పాటించాలని ఫలితంగా సంబంధిత ఆరోగ్య సమస్యల నుంచి కాపాడుకోవచ్చునన్నారు. నేటికి 15-25 మద్య వయస్సు గల మహిళల్లో నెలసరి పరిశుభ్రతపై సరైన అవగామన లేక దురద, ఫంగల్, మూత్రనాళ ఇన్ఫెక్షన్ ఇతర అంటు వ్యాధులు సోకి చివరికి సంతానోత్పత్తిపై తీవ్ర చెడు ప్రభావం పడే అవకాశం ఉందన్నారు. ప్రభుత్వాసుపత్రిలో ఉచిత సలహాలు పొందాలని, మరిన్ని సందేహాలకు దగ్గర్లోని ఆశ, ఏఎన్ఎమ్ లను సంప్రదించాలని డాక్టర్ రమేష్‌రెడ్డి తెలిపి అవగాహన ర్యాలీ నిర్వహించారు . ఈకార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ కొండయ్య, పర్యవేక్షకులు కష్ణయ్య, ఏఎన్ఎం, ఆ శ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు



దువ్వూరు, మే 28, ప్రభాతవార్త:
మండల కేంద్రమైన దువ్వూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పార్టీ వ్యవస్థాపకుడు, ప్రముఖ సినీనటుడు నందమూరి తారకరామారావు101వ జయంతి వేడుకలను ఘణంగా నిర్వహించారు. ఈ సంధర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి పార్టీ కార్యకర్తలు స్మరించుకున్నారు. ఈ సంధర్భంగా మండలతెలుగుదేశం పార్టీ కన్వీనర్ బోరెడ్డి వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ ఎన్టీఆర్ ప్రవేశపెట్టిన 2రూపాయల బియ్యం పథకం ఇప్పటికీ పేద ప్రజల్లో మెలుగుతూ ఉంటుందని,సినీనటుడిగా, రాజకీయ నాయకునిగా ప్రజల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆన్ క్యాంపస్ ఇంటర్వ్యూలో 27 మంది విద్యార్థులు ఎంపిక



పీలేరు, మే 28 ప్రభాతవార్తః స్థానిక సీఎన్ఆర్ డిగ్రీ కళాశాలలో బెంగుళూరుకు చెందిన రైనెక్స్ టెక్నాలజీస్ ప్రైవేటు లిమిటెడ్ సంస్థ వారు నిర్వహించిన ఆన్ క్యాంపస్ ఇంటర్వ్యూలలో 27 మంది విద్యార్థులు ఎంపికైనట్లు కళాశాల కరెస్పాండెంట్ విజయ భాస్కర్‌రెడ్డి తెలిపారు. ప్రతి సంవత్సరం లాగే ఈసంవత్సరం కూడీ సీఎన్ఆర్ కళాశాలలో చదువుతున్న విద్యార్థులకు డిగ్రీ చదువుతుండగానే ఉద్యోగ అవకాశం కల్పించాలనే ఉద్దేశ్యంతో ఈఏడాది ఆన్ క్యాంపస్ నిర్వహించడం జరిగిందన్నారు.
ఎంపికైన విద్యార్థులు 5.2 లక్షలు వార్షిక వేతనంతో కూడిన నియామక పత్రాన్ని కంపెనీ హెచ్ఆర్ మేనేజరు చేతుల మీదుగా తీసుకున్నారు. ఈకార్యక్రమంలో కరెస్పాండెంట్‌విజయ భాస్కర్‌రెడ్డి, ప్రిన్సిపాల్ లావణ్యం, మహేష్, రైనిక్స్ కంపెనీ హెచ్ఆర్ మేనేజరు శ్రీదత్ ప్లేస్మెంట్ అధికారి అనిల్‌కుమార్ పాల్గొన్నారు.

## అందరికీ ఆరాధ్య దైవం ఎన్‌టీఆర్



గాలివీడు, మే 28(ప్రభాతవార్త):
తెలుగు ప్రజలందరికీ ఆరాధ్య దైవంగా ఎన్‌టీఆర్ పేరుగాంచారని రాయచోటి నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి సోదరుడు మండిపల్లి లక్ష్మీప్రసాద్‌రెడ్డి కొనియాడారు. మంగళవారం ఎన్‌టీఆర్ 101వ జయంతి సందర్భంగా స్థానిక టీడీపీ కార్యాలయంలో ఎన్‌టీఆర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘననివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్‌టీఆర్ ప్రజలందరికీ ఆదర్శనీయుడని ఆయన అవలంభించిన అమలు చేసిన విధానాలు నేటి వారందరికీ ఉపయోగపడుతున్నాయని పేర్కొన్నారు. సినీ పరిశ్రమలోనే కాకుండా రాజకీయాల్లో కూడా భారతదేశంలో ఆయన ప్రత్యేక స్థానం కలదని పేర్కొన్నారు. పార్టీ పెట్టిన అనతికాలంలోనే ముఖ్యమంత్రిగా ఉండి ప్రజా పాలన ఎలా చేయాలో చేసి చూపించిన మహోన్నత వ్యక్తి ఎన్‌టీఆర్ అని కొనియాడారు. బడుగు బలహీనవర్గాల వారి అభివృద్ధి కోసం అనేక రకాల పథకాలను ప్రవేశపెట్టడంతో పాటు వారిలో రాజకీయ చైతన్యాన్ని తీసుకొచ్చిన ఘనత ఆనకే దక్కుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పూలికుంట సరపంచ్ పార్థసారథిరెడ్డి, రాజంపేట పార్లమెంటరీ టీడీపీ ఉపాధ్యక్షుడు మందపాటి రవీంద్రబాబు, మాజీ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు కె.లక్ష్మయ్య, మాజీ సర్పంచులు మహమ్మద్‌రియాజ్, భద్రప్పనాయుడు, మహమ్మద్‌రఫీ, మాజీ వక్ఫ్‌బోర్డ్ మెంబర్ మహబూబ్‌బాషా, టీడీపీ నాయకులు నాగేశ్వరరావు, శ్రీకాంత్‌రెడ్డి, కుమార్‌రెడ్డి, శివ, రామమోహన్‌నాయుడు, వెంకటరమణారెడ్డి, రెడ్డప్పరెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, శ్రీనివాసులురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ముందస్తు అడ్మిషన్లు చేస్తున్న కార్పొరేట్ విద్యాసంస్థలను సీజ్ చేయాలి

### - ఏఐఎస్‌ఎఫ్ అన్నమయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి కోటేశ్వరరావు

రాయచోటి గ్రామీణ, మే 28, ప్రభాతవార్త:
ముందస్తు అడ్మిషన్ల పేరుతో లక్షలాది రూపాయలు విద్యార్థి తల్లిదండ్రులను నుంచి వసూలు చేస్తూ విద్యార్థులను వారి తల్లిదండ్రులను మోసం చేస్తున్న కార్పొరేట్ విద్యా సంస్థలను సీజ్ చేయాలని ఏఐఎస్ఎఫ్ అన్నమయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి పసుపులేటి కోటేశ్వరరావు డిమాండ్ చేశారు. అదే విధంగా పాఠ్యపుస్తకాల పేరుతో నర్సరీ నుంచి పదో తరగతి వరకు వేలాది రూపాయలను అక్రమంగా దోపిడీ చేస్తున్నారని చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు నారాయణ, శివకుమార్, మురళీ, నాగార్జున పాల్గొన్నారు.

## శ్రాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు

### - ఎస్పీ కృష్ణారావు

రామాపురం, మే 28, ప్రభాతవార్త: జూన్ 4న జరగనున్న సాధారణ ఎన్నికల కౌంటింగ్ రోజు శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని అన్నమయ్య జిల్లా ఎస్పీ కృష్ణారావు అన్నారు. మంగళవారం సాయంత్రం ఆయన రామాపురం పోలీసు స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కౌంటింగ్ రోజు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శాంతిభద్రతలకు విఘాథం కలిగించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని లక్కిరెడ్డిపల్లె సీఐ, ఎస్సైలకు, పోలీసు సిబ్బందికి సూచించారు. ఆయన వవెంట సీఐ గంగనాథ్‌బాబు, లక్కిరెడ్డిపల్లె ఎస్సై రామాపురం ఎస్సై ప్రసాద్‌రెడ్డి, ఏఎస్సై శ్రీనివాస్ శర్మ, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

రామాపురం, మే 28, ప్రభాతవార్త: కర్నూలు-చిత్తూరు 40వ జాతీయ రహదారిలోని రామాపురం మండలం బండపల్లి పంచాయతీ గస్సిదా వద్ద ఈనెల 25న జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి వీరబల్లి మండలం సానిపాయి గ్రామం కృష్ణవారిపల్లెకు చెందిన నూలి వెంకటరమణ అలియాస్ బుజ్జి(47) తిరుపతి అమర్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందినట్లు ఎస్సై వి.ఎల్.ప్రసాద్‌రెడ్డి తెలిపారు. ఈ మేరకు కరెంట్ స్తంభాల కాంట్రాక్టు బలరాంపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## త్రైత సిద్ధాంత భగవద్గీత ప్రచారం- మే 27 నుంచి జూన్ 2 వరకు



కలికిరి, మే 28, ప్రభాతవార్త: అన్నమయ్య జిల్లా కలికిరి మండలం చీకటిపల్లె, రంగనాథపురం, పలవలి, మహల్, కత్తివారిపల్లె, పారపట్ల గ్రామాల్లో త్రైత సిద్ధాంతం-ప్రబోధ సేవా సమితి ఇందూ జ్ఞాన వేదిక శ్రీ కాళహస్తి కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో త్రైత సిద్ధాంత భగవద్గీత ప్రచారం జరిగింది. భగవద్గీతలోని పురుషోత్తమ ప్రాప్తి యోగం అధ్యయనంలో 16వ శ్లోకంలో క్షర పురుషుడు అని జీవాత్మ గురించి, అక్షర పురుషుడు అని ఆత్మ గురించి, 17వ శ్లోకంలో పురుషోత్తముడు అని పరమాత్మ గురించి చెప్పారు. త్రిమత ఏకైక గురువు, తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ అవార్డు గ్రహీత శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రబోదానంద యోగీశ్వరుల వారు రచించిన ఆధ్యాత్మిక త్రైత సిద్ధాంత గ్రంథాలను ప్రచారం చేశారు. జీవాత్మ, ఆత్మ, పరమాత్మ అను మూడు ఆత్మల వివరం తెలుసుకొనుట వలన మధ్యాత్మ ఆరాధనతో ధర్మిఉల స్థాపన జరుగుతుంది.

## ఘనంగా ఎన్టీఆర్ 101వ జయంతి వేడుకలు



ప్రొద్దుటూరు క్రైం, మే 28, ప్రభాతవార్త: టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు ప్రొద్దుటూరు పట్టణం నెహ్రూ రోడ్డులోని టీడీపీ కార్యాలయంలో మంగళవారం టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి నంద్యాల వరదరాజులరెడ్డి ఆధ్వర్యంలో ఎన్టీఆర్ 101వ జయంతి వేడుకలు అలాగే మినీ మహానాడు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఎన్టీఆర్ సేవలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## చిట్వేలిలో ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు



చిట్వేలి, మే 28, ప్రభాతవార్త:
తన నటనా సౌరభవంతో తెలుగు ఖ్యాతిని ప్రపంచానికి చాటిన స్వర్గీయ నందమూరి తారక రామారావు 101వ జయంతిని చిట్వేలిలో టీడీపీ యువ నాయకులు కాకర్ల నాగార్జున ఆధ్వర్యంలో కూటమి నాయకులు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఎన్టీఆర్ విగ్రహానికి గజమాలను వేసి నివాళులు అర్పించారు. కేకులు కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. పలువురు వక్తలు మాట్లాడుతూ సమాజమే దేవాలయం, ప్రజలే నా దేవుళ్లు అన్న తలంపుతో తెలుగు జాతి ఆత్మగౌరవాన్ని పెంపొందించుటకై తెలుగుదేశం పార్టీని స్థాపించి 9 నెలల్లోనే ప్రభుత్వాన్ని స్థాపించిన ఘనత మహనీయులు ఎన్టీఆర్‌కే దక్కుతుందన్నారు. మద్యపాన నిషేధం, కిలో రూ.2 బియ్యం లాంటి మరెన్నో సంక్షేమ పథకాలకు నాంది పలికి ప్రజల గుండెల్లో దేవుడుగా నిలిచారని కొనియాడారు. త్వరలోనే మంచి రోజులు వస్తాయని కూటమి ప్రభుత్వం గెలుపు ఖాయమని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తెదేపా సీనియర్ నాయకులు లారీ సుబ్బరాయుడు, బాలు, రామాంజనేయులు, లాయర్ బాలాజీ, రాయన సుబ్బరాయుడు, కాటూరి నరసింహులు, డేరంగుల వెంకటేష్, బొప్పాయి శ్రీను, జనసేన మండల ఇన్‌ఛార్జి మాదాసు నరసింహా, సుధీర్‌రెడ్డి, బొంతల నాగేశ్వరరావు, పెంచల్‌రెడ్డి, గట్టుమీదపల్లె వెంకటేష్, పెంచలయ్య, బాలకృష్ణ యాదవ్, వలసాని గుండయ్య, నంద్యాల ధనుంజయ, మన్నూరు సత్యనారాయణ, భారీ ఎత్తున మహిళలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా 2వ రోజు సుంకులమ్మ తల్లి తిరునాళ్ల



కమలాపురం, మే 28, ప్రభాతవార్త: కమలాపురం చెరువుగట్టుపై వెలసిన శ్రీ వజ్రాల సుంకులమ్మ తల్లి తిరునాళ్ల 2వ రోజు సందర్భంగా వరాల తల్లికి ప్రత్యేక పూజా కార్యక్రమాలతో పాటు వజ్రాల సుంకులమ్మ తల్లికి వజ్రాల అలంకరణలో అమ్మవారి భక్తులకు దర్శనమిచ్చారు. చుట్టుపక్కల ప్రాంతాలతో పాటు వివిధ జిల్లాల నుంచి భక్తులు వచ్చి తమ మొక్కులు చెల్లించుకున్నారు. అలాగే కొందరు భక్తులు వరపడి తమ కోర్కెలు తీర్చాలని వేడుకున్నారు. అనంతరం వచ్చిన భక్తులకు తీర్థ ప్రసాదాలను ఆలయ కమిటీ సభ్యులు అందించారు. తిరునాళ్ల సందర్భంగా వివిధ ప్రాంతాలలో ఉన్న స్థానిక ప్రజలు తిరునాళ్లకు చేరుకున్నారు.

## తహసీల్దారు కార్యాలయంలో సమావేశం



కమలాపురం, మే 28, ప్రభాతవార్త: కమలాపురం తహసీల్దారు కార్యాలయంలో మంగళవారం ఎన్నికల కౌంటింగ్ హాలులో ఏజెంట్లు తీసుకోవాల్సిన అంశాలపై సమావేశం నిర్వహించారు. రిటర్నింగ్ అధికారి గణేష్ మాట్లాడుతూ కౌంటింగ్ జరిగే టేబుళ్ల వద్ద ఎటువంటి అసౌకర్యానికి గురికాకుండా ఆయా పార్టీల తరుపున వస్తున్న ఏజెంట్లు ఈసీ నిబంధనలు జాగ్రత్తగా క్షుణ్ణంగా తెలుసుకొని వ్యవహరించాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దారు సుబ్రమణ్యం పాల్గొన్నారు.

## ఘనంగా ఎన్టీఆర్ 101వ జయంతి వేడుకలు



కమలాపురం, మే 28, ప్రభాతవార్త: కమలాపురం తెదేపా కార్యాలయంలో కమలాపురం తెదేపా నియోజకవర్గ ఇన్‌ఛార్జి పుత్తా నరసింహారెడ్డి మరియు నాయకులు ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలు వేసి కేక్ కటింగ్ చేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలోకమలాపురంమండలం నాయకు లు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## వైభవంగా అంకాళమ్మ అమ్మవారికి సిల్లు బోనాలు

కలికిరి, మే 28, ప్రభాతవార్త: మండలంలోని కలికిరి-కలకడ రోడ్డు మార్గంలో వెలసిన శ్రీ అంకాళమ్మ అమ్మవారికి మంగళవారం భక్తులు సిల్లు బోనాలతో మొక్కులు చెల్లించారు. అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ప్రతి ఏడాది అమ్మవారికి సిల్లు బోనాలతో మొక్కులు చెల్లించడం ఆనవాయితీగా వస్తోంది. నిర్వాహకులు ఆలయానికి వచ్చిన భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. మంగళవారం మధ్యాహ్నం ఆలయ ఆవరణలో అన్నదాన కార్యక్రమంలో జాతర ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు దామోదర్‌రెడ్డి, రామకృష్ణ, రియల్‌ఎస్టేట్ వ్యాపారి సిద్ధయ్య, కృష్ణయ్య, రమణ, పలువురు పాల్గొన్నారు.

## ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు



చాపాడు, మే 28, ప్రభాతవార్త:
స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు మండల శాఖ అధ్యక్షులు అన్నవరం సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో నందమూరి తారక రామారావుజయంతి వేడుకలు ఘణంగా నిర్వహించారు. పుట్టినరోజు సంధర్భంగా కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సంధర్భంగా సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్లుఅనే నినాదంతో త్రికరణ శుద్ధి కలిగిన గొప్ప మహనీయుడని కొనిఆడారు. ఈ కార్యక్రమంలో చాపాటి హర్షవర్ధన్ రెడ్డి, లక్ష్మిపేట శేఖర్ రెడ్డి, సీతారాంపురం మధుసూధన్‌రెడ్డి, కేతవరం నారపరెడ్డి, మేకల సుదర్శన్ యాదవ్, నంద్యాల లోకేశ్వర్ రెడ్డి, సిద్ధారెడ్డి పల్లి ప్రతాప్ రెడ్డితో పాటు పెద్దఎత్తున టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## చట్టాన్ని అతిక్రమిస్తే క్రిమినల్ కేసులు నమోదు-డీఎస్పీ



చాపాడు, మే 28, ప్రభాతవార్త: ఎన్నికల కౌంటింగ్ సంధర్భంగా ఈనెల నాలుగో తేది అల్లర్లు సృష్టించి, చట్టాన్ని అతిక్రమిస్తే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని మైదుకూరుడీఎస్పీ వెంకటేశులు తెలిపారు. చాపాడు పోలీస్‌స్టేషన్ నందు మంగళవారం మండలంలోని అన్ని గ్రామాల ప్రధాన పార్టీల నాయకులను పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించారు.ఈ సంధర్భంగా కౌంటింగ్ రోజున 144సెక్షన్ అమల్లో ఉన్నందున ఊరేగింపులు, ర్యాలీలు, టపాసులు పేల్చడం, జనాలు గుంపులుగా ఉండకూడదన్నారు. చట్టాన్ని ఉల్లంఘిస్తేక్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ కొండారెడ్డి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## అంతర్జాతీయ ఋతుస్రావ పరిశుభ్రతా దినోత్సవం సంధర్భంగా ఆవగాహణ కార్యక్రమం

ఖాజీపేట, మే 28, ప్రభాతవార్త:



ఖాజీపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ఖాజీపేట-1 అంగన్వాడీ కేంద్రంలో ఋతుస్రావ పరిశుభ్రత దినోత్సవం సంధర్భంగా జిల్లావైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ నాగరాజు ఆదేశాల మేరకు మంగళవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో డాక్టర్ ముబీన్ ఆధ్వర్యంలో అవగాహణ కార్యక్రమం నిర్వహించారు.అనంతరం ఋతుస్రావం-ఆరోగ్య పరిశుభ్రత మరియు నిశాబ్దాన్ని చేధిద్దాం అంటూ ర్యాలీని నిర్వహించారు. ఈ సంధర్భంగా హాజరైన మహిళలను ఉద్దేశించి వైద్యులుమాట్లాడుతూ ఋతుస్రావానికి కారణాలు, సాధారణ లక్షణాలు మరియు అసాధారణ లక్షణగాలు ఈ సంధర్భంగా ఎదుర్కొనే ఇబ్బందులు, వాటి నివారణ, పాటించవలసినపరిశుభ్రతా విధానాలు గురించి వివరించారు. ప్రపంచ వ్యాప్తంగా 1.8 బిలియన్‌ల మంది ప్రతినెల రుతుస్రావం అవుతున్నారని ప్రతి యేటా మే 28 వరల్డ్ మెన్ స్ట్రువల్ హైజిన్‌డే జరుపుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి బి.నాగభూషణం మాట్లాడుతూ పీసీ అండ్ పీఎన్‌డీటీ యాక్ట్ 1994 చట్టం గురించి నియంత్రణదుర్యయోగం నివారణ చట్టం గర్భధారణకు ముందు లేదా తర్వాత లింగ ఎంపిక నిషేధించడానికి మరియు జన్యూపరమైన అసాధారణ లేదా జీవక్రియ రుగ్మతలు లేదామైకరోజోమ్‌లు, అసాధర కొలతలు లేదా కొన్ని పుట్టకతో వచ్చే వ్యకళ్యాలు లేదా లింగ సంబంధిత రుగ్మతలు గుర్తించి తెలియజేశారు. ఆశ నోడల్ ఆఫీసర్ అరుణకుమారి,సూపర్‌వైజర్ శోభన్ బాబు, కృష్ణప్రియ, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ శ్రీదేవి, భారతి, రమాదేవి, కమ్యూనిటి హెల్త్ ఆఫీసర్ ఇందిర, మౌలిక, ఏఎన్ఎంలు సంతమ్మ, వెంకటసుబ్బమ్మ, సునీత, ఫకృతమ్మ, ఆశలు, అంగన్వాడి కార్యకర్తలు సిబ్బంది, స్థానిక కిశోర బాలికలు, మహిళలు పాల్గొన్నారు.

## గృహనిర్మాణంపై సమీక్ష

దువ్వూరు, మే 28, ప్రభాతవార్త: మండల పరిధిలో జరుగుతున్న పక్కా గృహాల నిర్మాణం అలాగే



వివిధ అభివృద్ధి పనులపై మంగళవారం మండల ప్రత్యేక అధికారి, జిల్లా వ్యవసాయశాఖ డిప్యూటి డైరెక్టర్ మైకెల్ రాజు సమీక్ష నిర్వహించారు. ఈ సంధర్భంగా ఆయన పంచాయతీ కార్యదర్శులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, వీఆర్వోలతో సమావేశం నిర్వహించిగృహ నిర్మాణాల పురోగతిపై చర్చించారు. మండలంలో గృహనిర్మాణ శాఖ తరపున దువ్వూరు, చింతకుంట, గుడిపాడు గ్రామాలలో పక్కా గృహాల నిర్మాణాలు జరుగుతున్నాయనివాటి పురోగతి చూపించాలన్నారు. అలాగే వివిధ అభివృద్ధి పనులపై కూడ సమీక్ష నిర్వహించారు. మండలంలో మంచినీటి సమస్యపై చర్చించారు. అలాగే విద్యుత్ సరఫరాపైఏఈ వీరారెడ్డితో చర్చించారు.ఈసమీక్షసమావేశంలోతహసీల్దార్ ఉమారాణి, ఎంపీడీఓ సుగుణ శ్రీ పాల్గొన్నారు.

## పరిశుభ్రత దినోత్సవంపై ర్యాలీ

దువ్వూరు, మే 28, ప్రభాతవార్త: స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది, ఆరోగ్య కార్యకర్తలు



కలిసి మంగళవారం ఋతుస్రావ పరిశుభ్రత దినోత్సవంపై ర్యాలీ నిర్వహించారు.ఈ ర్యాలీలో వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ మల్లేష్, సురేష్ బాబు, వికసిత, రోహిణిలు పాల్గొన్నారు. ఈ సంధర్భంగా వైద్యులు మాట్లాడుతూ ఋతుస్రావానికి గల కారణాలుసాధారణ లక్షణాలు, ఇబ్బందులు వాటి నివారణ పద్ధతుల గురించి వివరించారు. పరిశుభ్రత పాటించాలని తెలిపారు. ఋతుస్రావము ఆరోగ్య పరిశుభ్రత, నిశబ్ధాన్నిచేదిద్దాం అంటూ ర్యాలీలో నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది చంద్రమౌళి, రాజగోపాల్, శాంతకుమారి, సుదర్శన్‌లు పాల్గొన్నారు.

## కలికిరిలో ఘనంగా ఎన్టీఆర్ 101వ జయంతి వేడుకలు

కలికిరి, మే 28, ప్రభాతవార్త: తెదేపా వ్యవస్థాపకుడు, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 101వ జయంతి వేడుకలు మంగళవారం మండల కేంద్రంలోని అమర్‌నాథ్‌రెడ్డి భవన్‌లో పీలేరు నియోజకవర్గం టీడీపీ ఇన్‌ఛార్జి నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి ఆదేశాల మేరకు తెదేపా నాయకులు, కార్యకర్తలు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్‌చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఎన్టీఆర్ తెలుగు ప్రజలకు చేసిన సేవలను నాయకులు కొనియాడారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రహ్మతుల్లా, నాయకులు అఫ్రోజ్‌బాషా, మేడికుర్తి మాజీ ఎంపీటీసీ జనార్థన్‌గౌడ్, నాయకులు నాగరాజు, జ్ఞానమూర్తి, ప్రముఖ కవి వేంపల్లె అబ్దుల్ ఖాదర్, మాజీ జడ్పీటీసీ మాలతి, కలికిరి టీడీపీ యువ నాయకులు హరి, కలికిరి మండలం ఎస్సీ సెల్ అధ్యక్షులు అశోక్‌కుమార్, పలువురు టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## ప్రజల మనిషి స్వర్గీయ ఎన్టీఆర్



కడప వైద్యవిభాగం, మే 28, ప్రభాతవార్త: ప్రజల మనిషి స్వర్గీయ ఎన్టీఆర్ అని 1982 మార్చి 29న తెదేపాను స్థాపించి 9 నెలలకే మన రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఎన్నికయ్యారని తనవంతుగా పేద ప్రజలకు, వృద్దులకు పింఛను, కిలో రూ.2 బియ్యం వంటి పథకాలను పేద ప్రజలకు అందజేసిన ప్రజల మనిషి ఎన్టీ రామారావు అని తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి లక్ష్మీరెడ్డి అన్నారు. ఎన్టీ రామారావు జయంతి సందర్భంగా వారి కార్యాలయంలో ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాల వేసి కేక్ కట్ చేసే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెదేపా అభిమానులు, మహిళలు, నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు



కడప కార్పొరేషన్, మే 28, ప్రభాతవార్త: కడప జిల్లా వ్యాప్తంగా స్వర్గీయ నందమూరి తారక రామారావు 101వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కడప నగరంలోని ఎన్టీఆర్ సర్కిల్ నుంచి మాజీ డిప్యూటీ మేయర్, టీడీపీ నేత ఆరీఫుల్లా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నందమూరి తారక రామారావు ముస్లిం మైనార్టీలకు అండగా నిలిచారన్నారు. మైనార్టీలకు మొదటి సారిగా మైనార్టీ కార్పొరేషన్ ప్రవేశపెట్టారని చెప్పారు. ఎంతో మందికి ముస్లిం మైనార్టీలకు సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి రాజకీయ వేత్తలుగా తీర్చిదిద్దారని తెలిపారు. చంద్రబాబునాయుడు అధికారంలోకి రాబోతున్నారని ముస్లిం మైనార్టీల సమస్యలను పరిష్కరించబోతున్నారని సంతోషాన్ని వ్యక్తం చేశారు.

## విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించడమే లక్ష్యం

కడప ఎడ్యుకేషన్, మే 28, ప్రభాతవార్త: ప్రభుత్వ పాఠశాలల్లో చదివే ప్రతి ఒక్క విద్యార్థికి నాణ్యమైన భోజనం అందించడమే పీఎం పోషణ యొక్క ముఖ్య ఉద్దేశమని కడప మండల విద్యాశాఖాధికారులు పాలెం నారాయణ, ఇర్షాద్ అహ్మద్‌లు సూచించారు. మంగళవారం కడప నగరంలోని నగరపాలక ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకంలో సీసీహెచ్ (కుక్ కం హెల్పర్)లకు ఒక రోజు శిక్షణ కార్యక్రమం, కుకింగ్ కాంపిటీషన్ కడప మండల నగరపాలక ఉన్నత పాఠశాల మెయిన్ ప్రధానోపాధ్యాయులు నాగమణి ఆధ్వర్యంలో నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే ప్రతి విద్యార్థికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సూచించిన, కేటాయించిన మెనూ ప్రకారం విద్యార్థులకు పోషణకరమైన ఆహారం నాణ్యతగా అందించాలని ఆదేశించారు. అనంతరం రాష్ట్ర స్థాయిలో శిక్షణ పొందిన సీసీహెచ్ ద్వారా వారి అనుభవనాలను పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో కడప మండలంలోని హెడ్మాస్టర్లు, సీఆర్ఎంటీలు, మండల విద్యాశాఖాధికారి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ముందస్తు అడ్మిషన్లపై చర్యలు తీసుకోవాలి

కడప ఎడ్యుకేషన్, మే 28, ప్రభాతవార్త: రాయలసీమ పరిధిలో ఉన్న ఉమ్మడి కడప, అనంతపురం, చిత్తూరు, కర్నూలు జిల్లాల్లో కార్పొరేట్ పాఠశాలలు ముందస్తు అడ్మిషన్లు నిర్వహించారని కార్పొరేట్ పాఠశాలలను ఆకస్మిక తనిఖీ చేసి చర్యలు తీసుకోవాలని కోరుతూ ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పీడీఎస్‌యూ) ఆధ్వర్యంలో మంగళవారం నగరంలో పాఠశాల విద్యాశాఖ ఆర్జేడీ రాఘవరెడ్డికి వినతిపత్రం ఇచ్చారు. ఉపాధ్యక్షుడు అంకన్న మాట్లాడుతూ రాయలసీమ జోన్ పరిధిలో ఉన్న ఉమ్మడి కార్పొరేట్ పాఠశాలల యాజమాన్యాలు పాఠశాల నిబంధనలకు విరుద్ధంగా పెద్ద, పెద్ద హోర్డింగులు ప్రచారాలతో హోరెత్తిస్తున్నాయని ఇప్పటికే కార్పొరేట్ పాఠశాలలు 40% అడ్మిషన్లు పూర్తి చేశారని, అడ్మిషన్ టెస్టు నిర్వహించకూడదని నిబంధనలకు విరుద్ధంగా విద్యార్థులను వారి తల్లిదండ్రులను మోసం చేస్తూ అడ్మిషన్ టెస్టులు కూడా నిర్వహిస్తున్నారని ఆరోపించారు. ఆ పాఠశాలలను తనిఖీ చేసి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ జిల్లా కార్యదర్శి శ్రీనాథ్ యాదవ్, అన్నమయ్య జిల్లా నాయకుడు స్వరూప్ తేజ, అనంతపురం పీడీఎస్‌యూ జిల్లా నాయకులు విగ్నేష్ తదితరులు పాల్గొన్నారు.

## పింఛను అందక వృద్ధురాలు అవస్థలు

కలికిరి, మే 28, ప్రభాతవార్త: మండలంలోని మర్రికుంటపల్లె పంచాయతీ పాత హరిజనవాడకు చెందిన వృద్దురాలు చింతపర్తి గంగులమ్మకు పింఛను అందక ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరుగుతూ అవస్థలు పడుతోంది. గతంలో పింఛను వాలంటీర్లు అందించడం ప్రస్తుతం ఎన్నికల కోడ్ ఉన్నందున ప్రభుత్వం పింఛనుదారులకు కొందరికి బ్యాంకు ఖాతాలకు వేయడం దివ్యాంగులకు ఇంటి వద్ద ఇచ్చేలా చర్యలు తీసుకున్నారు. కానీ గంగులమ్మకు సచివాలయం సిబ్బంది కలికిరి బరోడా బ్యాంక్‌లో పడినట్లు చెబుతున్నారు. కానీ వృద్దురాలు బరోడా బ్యాంకుకు వెళ్లి తమ అకౌంట్‌ను పరిశీలించగా అకౌంట్‌కు పింఛను డబ్బులు జమ కాలేదని బ్యాంకు అధికారులు చెబుతున్నారు. దీంతో వృద్దురాలు పింఛనుపై ఆధారపడే ఆమె పింఛను రాక ఇటు సచివాలయానికి, అటు బ్యాంకు వద్దకు ప్రదక్షిణలు చేస్తూ ఇబ్బందులు పడుతోంది. వృద్దురాలు పింఛను ఐడీ నెంబరు 110291192. ఇకనైనా ఉన్నతాధికారులు స్పందించి వృద్దురాలుకు పింఛను అందేలా చర్యలు తీసుకోవాల్సి ఉంది.

## ఘనంగా ఎన్‌టిఆర్ శతజయంతి వేడుకలు

మదనపల్లె, మే 28 ప్రభాతవార్త :



పట్టణంలో మంగళవారం దివంగతనేత మాజీ ముఖ్యమంత్రి ఎన్‌టి.రామారావు శతజయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. బెంగుళూరు బస్టాండు సమీపంలోని టిడిపి కార్యాలయంలో టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి షాజహాన్‌బాషా ఆధ్వర్యంలో ఎన్‌టిఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల సంక్షేమం కోసం ఎన్‌టి రామారావు ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారన్నారు. ఆయన సేవలను ప్రతి ఒక్కరూ గుర్తించుకోవాలన్నారు. సమాజాభివృద్ధికి ఆయన చేసిన సేవలు అమోఘం అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనార్టీ నాయకులు ఎస్ఎ.మస్తాన్, జనసేన మహిళా నాయకురాలు దారం అనిత, టిడిపి నాయకులు నాదేళ్ళ విద్యాసాగర్, గౌతంరెడ్డి, ఎస్ఎం.రఫి, జేసిబి మధు, నాగూర్‌వల్లి, రాటకొండ మధు, మాజీ కౌన్సిలర్లు నీలకంఠ, బండినాగరాజు, ఆంజినేయులు, కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

## జూన్ 1న హనుమాన్ జయంతి వేడుకలు

మదనపల్లె, మే 28 ప్రభాతవార్త :



హనుమాన్‌జయంతి మహోత్సవం జూన్ 1న శనివారం నిర్వహించనున్నట్లు శ్రీభక్తహనుమాన్ ఆశ్రమం నిర్వాహకులు కోసూరి విశ్వనాథ్ తెలిపారు. కురబలకోట మండలం గౌనివారిపల్లె వద్ద వెలిసియున్న శ్రీ సర్వమంగళ భక్తాంజనేయస్వామి విగ్రహం వద్ద హనుమాన్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. బక్తాధులు ఈ వేడుకలకు విచ్చేసి తీర్థ ప్రసాదాలు స్వీకరించాల్సిందిగా ఆయన కోరారు. అదేరోజు విగ్రహం వద్ద కోలాటాలు, చెక్కభజనలు, హరినామ సంకీర్తనలతో హనుమాన్ జయంతి వేడుకలు వైభవంగా జరగనున్నట్లు తెలిపారు. పూజలకు విచ్చేసిన భక్తాదులకు తీర్థ ప్రసాదాలతో పాటు అన్నదాన కార్యక్రమం నిర్వహించబడుతుందన్నారు.

## వేరుశెనగ విత్తనాలు పంపిణీ:ఏడిఏ దీక్షాకుమారి

మదనపల్లె, మే 28 ప్రభాతవార్త :

ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి వేరుశెనగ విత్తనాలు బుధవారం నుంచి పంపిణీ చేయనున్నట్లు ఏడిఏ దీక్షాకుమారి తెలిపారు. మంగళవారం ఆమె విలేకర్లతో మాట్లాడుతూ 2024 ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో సబ్సిడీపై వేరుశెనగ విత్తనాలు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. తన పరిధిలోని 8మండలాలకు సంబంధించి 25,294క్వింటాళ్ళ వేరుశెనగ విత్తనకాయలు పంపిణీకి సిద్ధం చేశామన్నారు. సుమారు 80శాతానికి పైగా వేరుశెనగ కాయలు ఆర్బీకేలకు చేరాయన్నారు. వేరుశెనగ కాయలు కావాల్సిన రైతులు తమ ఆధార్, పట్టాదారు పాసుబుక్కు జిరాక్స్‌లు తీసుకొని సమీపంలోని ఆర్‌బికేలకు వెళ్ళి రిజిస్ట్రేషన్ చేయించుకోవాలన్నారు. అదే విధంగా పచ్చిరొట్టె ఎరువులు అందుబాటులో ఉన్నాయన్నారు. 50శాతం సబ్సిడీతో పంపిణీ చేసేందుకు పచ్చిరొట్టె ఎరువులు 1.609క్వింటాళ్ళు అందుబాటులో ఉన్నాయన్నారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## రాజంపేటలో ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు



రాజంపేట అర్బన్,మే 28 ప్రభాతవార్త

.నందమూరి తారక రాముని 101 వ జయంతి రాజంపేటలో మంగళవారం ఘనంగా జరిగాయి. స్థానిక నవీన్ చంద్ర కళ్యాణమండపం లోను, మాజీ ఎమ్మెల్సీ బత్యాల చెంగల్రాయుడు కార్యాలయంలోనూ జయంతి వేడుకలు జరిగాయి. ప్రభుత్వ ఆసుపత్రిలో తెలుగుదేశం నాయకులు రోగులకు బ్రెడ్ , పండ్లు ,జ్యూస్ పంపిణీ చేశారు. పార్లమెంట్ లీగల్ సెల్ ఆఫీసు నందు విశ్వ విఖ్యాత నట సార్వభౌమ పద్మశ్రీ డాక్టర్ నందమూరి తారక రామారావు చిత్ర పటానికి పుష్ప మాల వేసి ఆ మహనీయుని స్మరించుకుంటూ అందరికీ స్వీట్స్ పంచిపెట్టడం జరిగింది..ఈ కార్యక్రమంలో పార్టీ తెలుగుదేశం అభ్యర్థి సుగవాసి బాలసుబ్రమణ్యం , బత్యాల చెంగల్ రాయుడు, డాక్టర్ సుధాకర్ , ఇదిమడకల కుమార్ , డాక్టర్ నవీన్, మండల కమిటీ అధ్యక్షుడు సుబ్బ నరసయ్య నాయుడు , డిఆర్ఎల్ మనీ, ప్రతాప్ రాజు , అబుబకర్, పార్లమెంట్ లీగల్ సెల్ అధ్యక్షులు తరి గోపుల లక్ష్మి నారాయణ.సీనియర్ న్యాయవాదులు సింగం శెట్టి కృష్ణ కుమార్,నాగా సుధాకర్ రెడ్డి,పలుకూరి రామాంజనేయులు,వెంకట స్వామి, అబ్బూరి ప్రభాకర్ నాయుడు, మాజీ అధ్యక్షుడు సంజీవ రావు, సంబావు వెంకట రమణ తదితరులు పాల్గొన్నారు.

## రాజంపేటలోతైక్వాండో బెల్ట్ ఉత్తీర్ణత పరీక్షలు




రాజంపేట అర్బన్,మే28 ప్రభాతవార్త

రాజంపేట లోని న్యూ ఆంధ్ర కళ్యాణ మండపంలో మాస్టర్ పిచ్చయ్య ఆధ్వర్యంలో కోచ్ లు శివాజీ, మౌలా, కమల్ ల పర్యవేక్షణ లో మంగళవారం తైక్వాండో బెల్టు ఉత్తీర్ణత పరీక్షలు నిర్వహించినట్లు కోచ్ జాహిద్ అలీ తెలిపారు. రాజంపేట అన్నమయ్య తైక్వాండో అకాడమీ,కోడూరు ఎస్వికే , ఎస్.కె స్పోర్ట్స్అకాడమీ, ప్రొద్దుటూరు విన్ అకాడమీ విద్యార్థులు ఈ టెస్ట్ లో పాల్గొన్నారు .బెల్ట్ ఉత్తీర్ణులైన విద్యార్థులకు బెల్ట్, స్టేట్ అసోసియేషన్ రికగ్నైజ్ సర్టిఫికెట్ లను జిల్లా పరిషత్ చైర్మన్ ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో నేషనల్ రెఫరీ కృష్ణవేణి, సుధాకర్ బాబు, జ్ఞాన సాయి,మనోజ్ కుమార్, శ్రీకృష్ణ హాస్పిటల్ ఎండి డా కృష్ణ, డా విన్య,వైఎస్ఆర్సీపీ మహిళ కార్యదర్శి మిరియాల సురేఖ,అఖ్తర్ తదితరులు పాల్గొన్నారు..

## తారక రాముడి జన్మదిన ప్రజలకు సుదినం: టిడిపి ఇంచార్జ్ ముక్క రూపానంద రెడ్డి.

%రైల్వే కోడూరు మే 28 ప్రభాతవార్త..

రాష్ట్రంలో నందమూరి తారక రామారావు జన్మదినోత్సవ కార్యక్రమాలను రైల్వేకోడూరు తెలుగుదేశం పార్టీ ఇంచార్జీ ముక్కరూపానంద రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రైల్వే కోడూరు నియోజకవర్గానికి చెందిన ఉమ్మడి పార్టీల నాయకులు కార్యకర్తల మధ్య నిర్వహించారు. రాఘవరాజుపురం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు.

## పరిశుభ్రత పాటిద్దాం- సంక్రమణ,అసంక్రమణ వ్యాధులను నివారిద్దాం.

### డాక్టర్ జె వినయ్ కుమార్ వైద్యాధికారి తొట్టిగారి పల్లె



బద్వేల్ (ప్రభాతవార్త)

బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలోని కోటవీధి అంగనవాడి సెంటర్ నందు శిశు సంక్షేమ అధికారి ఆధ్వర్యంలో ప్రపంచ నెలసరి దినోత్సవం బాలికలకు అవగాహన దినోత్సవం జరగడమైనది . ఈ కార్యక్రమం కు డాక్టర్ జే. వినయ్ కుమార్ తొట్టిగారిపల్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి ముఖ్య అతిథిగా పాల్గొని రుతుస్రావం అనేది సాధారణ ప్రక్రియ ఇది ఒక వ్యాధి కాదు ఈ విషయంలో చిగుపడాల్సిన అవసరం లేదు నెలసరి బహిష్ట సమయంలో రెండు నుంచి మూడు రోజుల వరకు శుభ్రమైనటువంటి శానిటరి నాపికన్స్ వాడ వల్లనని పేర్కొనడమైనది,ఈ సాటరీ నాప్కిన్స్ వాడటం వలన అంటువ్యాధులను మరియు అసంక్రమణ వ్యాధులైనటువంటి క్యాన్సరు మొదలగు వాటిని నివారించవచ్చని, ఆరోగ్య శుభ్రతను పాటించి వ్యక్తిగత పరిశుభ్రతను పాటించి బహిష్ట సమయంలో ఏదైనా సమస్యలు ఉంటే వైద్యాధికారి సలహాలు సూచనలు తీసుకోవలసినదిగా పేర్కొనడమైనది. అదేవిధంగా శిశు సంక్షేమ అధికారి శ్రీదేవి వారు మాట్లాడుతూ బహిష్ట సమయంలో ఏదైనా సమస్య ఉంటే వెంటనే వైద్యం చేపించుకొని,

## ఘనంగా ఎన్‌టీఆర్ జయంతి వేడుకలు

బ్రహ్మంగారిమఠం , మే 28 (ప్రభాతవార్త): మండలకేంద్రంలోని టీడీపీ పార్టీ కార్యాలయంలో మండల పార్టీఅధ్యక్షులు చెన్నుపల్లి సుబ్బారెడ్డి శ్రీయపురెడ్డి శ్రీనివాసులరెడ్డిఎన్‌టీఆర్ జయంతి సందర్భంగా కేక్ కట్ చేసి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రామారావు క్రమశిక్షణకు పట్టుదల,చిత్తశుద్ధి, ప్రజలకు మంచి చేయాలన తపనతోనే ఒక సామాన్య రైతు బిడ్డ అయిన రామారావు మహానాయకుడిగా ఎదిగారన్నారు.సమాజమే దేవాలయం,ప్రజలేదేవుళ్లని త్రికరణ శుద్ధిగా నమ్మిన ఎన్‌టీఆర్, టీడీపీ స్థాపనతో దేశంలో మొదటిసారిగా సంక్షేమ పాలనకు శ్రీకారం చుట్టారు. పేదవారికి కూడు,గుడ్డ ఇవ్వడమే కాకుండా అధికారానికి అర్థం చెప్పి, ఆచరించి చూపించారన్నారు. సంక్షేమంతో పాటు అబివృద్ధికి, పాలనా సంస్కరణలకు కూడా బాటలువేశారన్నారు. ప్రజల వద్దకు పాలనతో పాలకుడు అంటే ప్రజల సేవకుడని చాటి చెప్పారన్నారు. ఎన్‌టీఆర్ అన్నివర్గాల ప్రజలకు బంధువయ్యారు. మరియు సీనియర్ నాయకుడైన తిప్పన నారాయణకు శాలువా కప్పి సన్మానించారు.ఈ కార్యక్రమంలో సాంబశివారెడ్డి, పట్టాబి, శీలం నరసింహులు గౌడ్, బాలాగౌడ్,బోలా శ్రీనివాసులు, అరవ రఘురామయ్య, సోమిరెడ్డిపల్లె చలపతి, ధర్మానాయుడు, జయరాంనాయుడు, లింగందిన్నె పెంచల్‌రెడ్డి, మల్లెపల్లె సర్పంచ్‌నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగ చిన్నారుల గుర్తింపునకు ప్రత్యేక సర్వే



బద్వేలు , మే 28 (ప్రభాతవార్త): బద్వేలు పట్టణంలోని ప్రత్యేక అవసరాలు గల పిల్లలను గుర్తింపు పై ఎంఈవో1 చెన్నయ్య, ఎంఈవో 2ప్రమీలమ్మ ఆదేశాల మేరకు సమగ్రశిక్ష సహకారంతో సర్వే కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించినట్లు ఐఈఆర్‌పీలు రామచంద్రారెడ్డి,లక్ష్మిబాయిలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇతర విద్యార్థుల వలెదివ్యాంగులకు మంచి భవిష్యత్తు అందించాలనే ఉద్దేశ్యంతో ఈ సర్వే నిర్వహించినట్లు వారు తెలిపారు. ఇందులో భాగంగా వారంలో ఒకరోజువారిచేత ఫిజియోథెరఫి లాంటి కార్యక్రమం చేయించడం జరుగుతుందన్నారు. ఇందుకు దివ్యాంగ పిల్లలున్న ప్రతి తల్లితండ్రి సహకరించాలన్నారు.

## ఘనంగా అభయాంజనేయస్వామికి విశేష పూజలు



బద్వేలుఅర్బన్ , మే 28 (ప్రభాతవార్త): శ్రీ మహాలక్ష్మి గోదాదేవి సమేత శ్రీ వేంకటేర స్వామి మరియు అభయాంజనేయస్వామి దేవాలయంలోమంగళవారం వీరేశాచార్యులు ఆధ్వర్యంలో ఆంజనేయస్వామి పంచామృతాభిషేకం, ఆకుపూజ, సింధూర అర్చన పలు రకాల పూజలు నిర్వహించారు.మంగళవారం నాటి ప్రత్యేక అభిషేక దాతలుగా బీజేఎస్ఆర్ కళాశాల ప్రిన్సిపాల్ బైసాని శివశంకర్‌రెడ్డి సతీమణి సురేఖ, సరాబు పెంచలయ్యసతీమణి లక్ష్మిదేవిలతో పాటు పాటు శివ సతీమణి సుహాషిణి కుటుంబ సభ్యులు ఉన్నారు. ఇందులో భాగంగా స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించిపూజలు నిర్వహించారు.

## తంబళ్లపల్లెలో ఎన్టీఆర్ జయంతి వేడుకలు

### - తెలుగు జాతి ముద్దుబిడ్డ ఎన్టీఆర్ చిరస్మరణీయుడు

### - దాసరిపల్లి జయచంద్రారెడ్డి

తంబళ్లపల్లె, మే 28, ప్రభాతవార్త:



తెలుగు జాతి ముద్దుబిడ్డ నట శిఖరం దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు చరిత్రలో చిరస్మరణీయుడని తెదేపా అభ్యర్థి దాసరిపల్లి జయచంద్రారెడ్డి కొనియాడారు. ఆయన ఆదేశాల మేరకు మంగళవారం ఎన్టీఆర్ 101వ జయంతి వేడుకలు నియోజకవర్గస్థాయిలో ఆరు మండలాల్లో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఘనంగా జరుపుకున్నారు. ములకల చెరువు పార్టీ కార్యాలయంలో ఎన్టీఆర్ చిత్రపటానికి పూజలు నిర్వహించి అనంతరం భారీ కేక్ కట్ చేసి కార్యకర్తలకు పంచిపెట్టారు. తెలుగు జాతి అభివృద్ధి కోసం తెదేపాను స్థాపించి 9 నెలల్లోనే కాంగ్రెస్‌ను మట్టి కరిపించి తెలుగు జాతి ఖ్యాతిని ప్రపంచ స్థాయిలో నిలిపిన ఘనత ఎన్టీఆర్‌కే దక్కిందని కొనియాడారు. పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలకు ఆయన పథకాలు అజరామరమని కీర్తించారు. జూన్ 4వ తేదీ ఎన్డీఏ కూటమి అధికారంలోకి రావడంతో పాటు తంబళ్లపల్లెలో సైతం అఖండ మెజార్టీతో విజయ దుందుబి మోగిస్తున్నట్లు జోస్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో గట్టుమీద శంకర్‌రెడ్డి, మగ్గాల సాంబశివారెడ్డి, మాజీ జడ్పీటీసీ రామచంద్ర, మాజీ ఎంపీటీసీ చలపతి నాయుడు, తెలుగు యువత నియోజకవర్గ ఉపాధ్యక్షుడు నరసింహులు, మ్యూజికల్ శివ, సుబ్రమణ్యం, రామ్మోహన్‌రెడ్డి, కాలా నారాయణ, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మహిళలు రుత పరిశుభ్రతపై జాగ్రత్త వహించాలి

### - మెడికల్ ఆఫీసర్ వెంకట రామయ్య

తంబళ్లపల్లె, మే 28, ప్రభాతవార్త:



మహిళలు రుతు పరిశుభ్రతపై వైద్య ఆరోగ్య సిబ్బంది సలహాలు, సూచనల మేరకు జాగ్రత్త వహించి ఆరోగ్యం కాపాడుకోవాలని మెడికల్ ఆఫీసర్ వెంకట రామయ్య సూచించారు. మంగళవారం సామాజిక ఆరోగ్య కేంద్రంలో రుతు పరిశుభ్రత దినోత్సవం సందర్భంగా ఆయన మహిళలకు పలు రకాల ఆరోగ్య సూచనలు చేశారు. మహిళా డాక్టర్ తేజస్విని మహిళలు సంబంధించి రుతుక్రమంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు కూలంకశంగా వివరించారు. ఈ కార్యక్రమంలో డా.విక్రాంత్‌రెడ్డి, వైద్యసిబ్బంది, మహిళలు పాల్గొన్నారు.

## తెలుగు వారి ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటిచెప్పిన మహనీయుడు ఎన్టీఆర్

రామాపురం, మే 28, ప్రభాతవార్త: తెలుగు వారి ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన మహనీయుడు నందమూరి తారక రామారావు అని లక్కిరెడ్డిపల్లె మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ ఎం.రమేష్‌రెడ్డి అన్నారు. తెదేపా వ్యవస్థాపక అధ్యక్షుడు నందమూరి తారక రామారావు 101వ జయంతి సందర్భంగా ఆయన కేక్ కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఢిల్లీలో తెలుగు వారికి గుర్తింపు లేని రోజుల్లో వారి ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటి చెప్పే విధంగా తెదేపాను స్థాపించి 9 నెలల్లోనే అధికారంలోకి వచ్చిన మహనీయుడు అని కొనియాడారు. పేదలకు ఆయన తీసుకొచ్చిన పథకాలు వివరించారు. ఈ కార్యక్రమంలో ఆగ్రో వెంకట రామిరెడ్డి, చెన్నూరి అన్నమయ్య చెన్నూరి బాబు, భాస్కర్ నాయుడు, సుబ్బరాయుడు, తెదేపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## క్రాప్ లోన్లు సకాలంలో చెల్లించాలి

రామాపురం, మే 28, ప్రభాతవార్త: రైతులు పంట రుణాలను తీసుకున్న క్రాప్ లోన్లను సకాలంలో చెల్లించి ప్రభుత్వం నుంచి వచ్చే రాయిలీలను పొందాలని ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ మేనేజర్ మంజుల అన్నారు. మంగళవారం ఆమె బ్యాంకులో విలేకరులతో మాట్లాడుతూ ప్రతి ఏడాది మారిరే క్లాప్ లోన్ రెన్యువల్ యథావిధిగా జరుగుతున్నాయని రైతులు తీసుకున్న పంట రుణాలు ఒక రోజు ముందుగా వడ్డీ చెల్లించాల్సి వస్తుందని ఆమె తెలిపారు. పంట రుణాలు చెల్లింపు తేదీ కన్నా ఒక రోజు ముందుగా రెన్యువల్ చేయాలని ఆమె తెలిపారు. గ్రామాల్లోని ఖాతాదారులు ఆయా గ్రామాలకు సంబంధించిన బిజినెస్ కరస్పాండెంట్ ద్వారా విషయం తెలుసుకొని సకాలంలో చెల్లించాలని ఆమె తెలిపారు. అంతేకాకుండా ఏపీజీబీ ఖాతాదారులకు ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన పథకం మరియు ప్రధానమంత్రి జీవన జ్యోతి యోజన పథకాలు ఒక వరమన్నారు. బ్యాంకు అకౌంట్ కలిగిన ప్రతి ఒక్కరూ ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన కింద ఏడాదికి రూ.20, ప్రధానమంత్రి జీవనజ్యోతి యోజన కింద రూ.436 చెల్లిస్తే రూ.2లక్షలు బీమా పొదవచ్చని ఆమె తెలిపారు. ఖాతాదారులు తమ ఖాతాలో కనీస నిల్వలను ఉంచుకోవాలని తెలిపారు.

## రక్తదాన సేవల్లో ఎల్లప్పుడు ముందుంటాం

### - బ్లడ్ మోటివేటర్ డా.సయ్యద్ మైనుద్దీన్



రాయచోటి గ్రామీణ, మే 28, ప్రభాతవార్త: రక్తదాన సేవల్లో ఎల్లప్పుడు ముందుంటామని బ్లడ్ మోటివేటర్ డా.సయ్యద్ మైనుద్దీన్ అన్నారు. మంగళవారం అత్యవసర పరిస్థితుల్లో ఉన్న ముగ్గురు రోగులకు దాతల ద్వారా రక్తదానం చేయించారు. అలాగే స్వచ్ఛందంగా రక్తదానం చేయడానికి ముందుకు వచ్చిన శ్రీనివాస్ యాదవ్‌తో రక్తదానాలు చేయించిన బ్లడ్ మోటివేటర్, హెల్పింగ్ హ్యాండ్స్ ఛైర్మన్, జనవికాస్ సేవా సమితి జిల్లా అధ్యక్షుడు నేషనల్ బ్లడ్ ప్రమోటర్ బ్లడ్ మోటివేటర్ డా.సయ్యద్ మైనుద్దీన్, కమిటీ సభ్యులు అక్బర్, సంధార్, అఫజాల్, అబుజార్, సమీర్ తదితరులు పాల్గొన్నారు. పిలవగానే స్వచ్ఛందంగా రక్తదానం చేసిన వారికి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## రుతక్రమం-పరిశుభ్రత దినోత్సవం అవగాహన కార్యక్రమం

పెండ్లిమర్రి, మే 28, ప్రభాతవార్త: పెండ్లిమర్రి మండల పరిధిలో ఐసీడీఎస్ మరియు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యసిబ్బంది కలిసి రుతుక్రమం పరిశుభ్రత దినోత్సవం అవగాహన కార్యక్రమం మరియు ర్యాలీ నిర్వహించడం జరిగింది. వైద్యాధికారి డా.సమీరా భాను మాట్లాడుతూ రుతుస్రావం అనేది ఒక సాధారణ ప్రక్రియ. ఈ విషయంలో సిగ్గు పడాల్సిన అవసరం లేదని కిశోర బాలికలు అందరూ ప్రతి రోజూ స్నానం చేయుట, బట్టకు బదులుగా శానిటరీ నాప్కిన్స్ వాడాలని, వాడిన నాప్కిన్స్‌ను కాగితంలో చుట్టి జాగ్రత్తగా పారవేయాలని, ప్రతి సారి చేతులు శుభ్రపరచుకోవాలని బహిష్టు సమయంలో విశ్రాంతి, మంచి పౌష్టికాహారం తీసుకోవాలని తెలిపారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్ కల్పన మాట్లాడుతూ అంగన్‌వాడీలో ఇచ్చే ఐరన్ మాత్రలు, పౌష్టికాహారాన్ని అందరూ తప్పకుండా తీసుకోవాలని ఆరోగ్యంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య, ఆరోగ్య సిబ్బంది, అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

## వైభవంగా వాసవిమాత అమ్మవారి ఒడిబియ్యం వల్లింపు కార్యక్రమం



బద్వేలు అర్బన్ , మే 28 ప్రభాతవార్త :పట్టణంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారికి మంగళవారంపలు రకాల విశేష పూజలను నిర్వహించారు. దిండుకుర్తి సుబ్బరాయుడు సతీమణి సుజాత, రాతికింది రంగ తిరుమలమ్మ ,వీరి కుమారుడు నవీన్‌కుమార్, జూటూరుశంకర్ ఆదిత్య సతీమణి సుప్రజ, తులసి వెంకట శివకుమార్‌బాబు సతీమణి సౌభాగ్యలక్ష్మిదేవి ,అలాగే తులసి వెంకటేశ్వర్లుసతీమణి లక్ష్మిదేవి, తుమ్మలపెంట సురేష్‌బాబు సతీమణి ప్రభావతి ల కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారికి ఒడిబియ్యం వల్లించడం కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు.

## ్ధనేర కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు

బద్వేలు, మే 28 (ప్రభాతవార్త): ఎన్నికల కోడ్ ఉన్న కారణంగా ఎవరైనా అక్రమ నేర కార్యకలపాలకు పాల్పడినా, మరే విధమైనా అవాంఛనీయసంఘటనలకు పాల్పడినా అలాంటి వారిపై కఠిన చర్యలు తప్పవని డిఎస్పీ రవికుమార్ హెచ్చరించారు. మంగళవారం అర్బన్‌స్టేషన్ఆవరణలో వివిధ పార్టీల రాజకీయ నాయకులకు ఆయన పలు సూచనలు ఇచ్చారు. ఎన్నికల ఫలితాలు వెలువడిన రోజున పటాకులుకాల్చరాదని, విజయయాత్రలు చేయరాదని, పార్టీ నాయకులు, కార్యాలయాల ఇళ్ల వద్ద గుమికూడరాదని పలు సూచనలు చేశారు. చట్టాన్నికాదని ఏదైనా ఉల్లంఘన జరిగితే ఇబ్బంది పెట్టే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో సీఐ యుగంధర్, పోలీసు సిబ్బందిపాల్గొన్నారు.

## ఆంజినేయులు మృతదేహానికి నివాళులు అర్పించిన మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి

చిన్నమండెం, మే 28, ప్రభాత వార్త :



చిన్నమండెం మండలం మల్లూరు గ్రామం శ్రీనివాసపురం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో దిన్నెపాటి ఆంజినేయులు మృతి చెందిన విషయం తెలుసుకొన్న మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి మంగళవారం రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రిలో మృతదేహానికి నివాళులు అర్పించారు. ఆంజినేయులు కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యంగా ఉండాలని భరోసా ఇచ్చారు. ఆయన వెంట పలువురు టిడిపి నాయకులు ఉన్నారు.